# వంటరితనం

— స్నేహానంద్

"పైకి పర్మిషన్‌కు వ్రాసి శెలవు శాంక్షను కాగానే రండి. ఏమిటో అమ్మకు ప్రమాదంగా వుందని వెళుతున్నాగాని లేకపోతే ఇలా మిమ్మల్ని వంటరిగా వెళ్ళాలంటే బాధగా వుందండీ" అంది సుందరి.

"ఇయర్ ఎండింగ్ లో శెలవలు దొరకవు సుందూ! శెలవు దొరకాలేగాని రెక్కలు కట్టుకుని ఎగిరి మీ నాన్నగారి యింట్లో వాలనూ?" అన్నాడు ఆమె భర్త మోహన్‌కృష్ణ.

"రోజులు బాగాలేవు! తలుపులు జాగ్రత్తగా తాళం వేస్తుండండి. ప్రయాణంలో నగలు పెట్టుకువెళితే ప్రమాదమని వదిలిపెట్టి వెళుతున్నా" గొంతు తగ్గించి చెప్పింది.

"అలాగే."

"వేళకు హోటల్‌కు వెళ్ళి భోం చేయండేం? అమ్మకు నెమ్మదిస్తే వెంటనే తిరిగివస్తా" అంది సుందరి.

"ఏమిటి సుందూ? మరీచిన్నపిల్లవాడికి చెప్పినట్లూ!" మోహన్ గొంతులో విసుగు ప్రతిధ్వనించింది.

"ఆ! ఇప్పుడిలా అంటున్నారుగాని మీ మతిమరుపు నాకు తెలియనిదా?" అంటూ వెళ్ళి రిక్షాలో కూర్చుంది.

ఇల్లు తాళం వేసివచ్చి ఆమె పక్కనే రిక్షాలో కూర్చున్నాడు మోహన్‌కృష్ణ.

సుందరి స్టేషన్‌కు వెళ్ళేదారి పొడుగూతా జాగ్రత్తలు చెబుతూనే వుంది.

ఆమెను రైలెక్కించి - రైలు కదిలి వెళ్ళేవరకూ వుండి. చేయివూపుతూ వుండిపోయాడు!

రైలు కనుమరుగయేవరకూ వుండి నెమ్మదిగా స్టేషన్‌నుండి బయటకు వచ్చాడు.

వివాహం అయి ఆరు నెలలయింది. ఒక్కరోజు కూడా ఎడబాటు కలుగలేదు సుందరీ- కృష్ణలకు!

స్టేషన్నుండి- ఇంటికి వచ్చాడన్నమాటేగాని మనసంతా సుందరి గురించిన మధురభావనలే! ఇంట్లో ఏమూలకువెళ్ళినా సుందరి అక్కడ వున్నట్లు- వుండి ఏదో పనిచేస్తున్నట్లో- లేక "ఏమండోయ్- చూశారా" అని పిలుస్తున్నట్లూ- అనిపించసాగింది.

స్నానం చేద్దామని వెళితే అక్కడా ఆమె ఆలోచనలే. తలంటు తున్నట్లూ- తుండుగుడ్డతో వీపు తుడుస్తున్నట్లూ- జ్ఞాపకాల తరంగాలు మనసును అల్లకల్లోలం చేయగా ఎలాగో స్నానం అయిందనిపించి బయల్దేరాడు ఆఫీస్కు.


ఇలా ఒక్కపూటకే ఇంత దుర్భరంగా వుంటే మరి రోజులెలా దొర్లించాలో?

మంచుగడ్డతో చర్మాన్ని కోసినట్లూ బాధపెడ్తున్న యీ విరహబాధ పెండ్లికాని వారికి వుండదుకదా!

ఆఫీస్‌లో పక్కసెక్షన్‌లోని టైపిస్టు చిద్విలాస్ ఎదురయాడు.

"గురూ ఓ ఫైవ్ నా మొఖానెయ్యి" రాత్రికి "ఆమె రాత్రులు" అనే మలయాళ సినిమా చూడాలి. నీకేం గృహస్థువు! చిలకా గోరింకల్లా చెల్లెమ్మా నువ్వూ గంటల్ని నిముషాలుగా గడిపేస్తారు రాత్రంతా! నిద్రపట్టకచచ్చే నాబోటి బ్రహ్మచారి గ్రహాలకు ఈ మలయాళ సినిమాలొకవుపశాంతి!" అన్నాడు.

మాట్లాడకుండా అయిదు రూపాయల నోటు తీసి యిచ్చాడు. లంచ్ అవర్‌లో హోటల్‌కువెళ్ళి భోంచేశాడు. ఆఫీసుపని వత్తిడిగా వుండి అయిదయినదాకా తీరు






దాటులేకుండా శ్రమించాడు.

ఆఫీసునుంచి నెమ్మదిగా కాళ్ళీడ్చుకుంటూ ఇంటికి చేరాడు.

పడకకుర్చీలో పడుకుంటే మళ్ళీ సుందరే జ్ఞాపకం వస్తున్నది. నెమ్మదిగా డాబాపైకి వెళ్ళి పచార్లు చేయసాగాడు! చిమ్మచీకటి కమ్ముతున్నది.

వెనక వున్న మేడమీది కిటికీలోంచి తెల్లటివస్తువు- సన్నజాజిమాల అని పరీక్షగాచూస్తే అర్థం అయింది- నెమ్మదిగా జారుతూవుంది మేడ పక్కన వున్న దొడ్లోకి.

మేడ పక్కన పెంకుటిల్లు - వెనక పెరడు-పెరడులోకి జారుతున్నది సన్న జాజిమాల.

ఆశ్చర్యంవేసి డాబా చివరకు వెళ్ళి చూచాడు పెంకుటింటి పెరడులోకి-అంతే వెంటనే అక్కడనుండి వచ్చేసాడు.

నగ్నంగా స్నానం చేస్తున్నది ఒక అమ్మాయి- పెంకుటింటిలో కాపురం చేస్తున్నది కాబోలు- లేదా అవివాహితేమో?

మేడపైన గదిలో ఎవరో కాలేజి స్టూడెంట్ వుంటున్నాడని విన్నాడు. ఒకసారి సుందరే అన్నది.

"ఎవడో పోకిరీ పెధవ చేరాడు వెనక మేడమీద. వెనక్కు వెళ్ళాలంటే భయం! వాడిపోజులూ వాడూ" అని. ఆమె అలా అన్నప్పుడు తానంతగా పట్టించుకోలేదు. ఈరోజు మల్లెచెండు రాయబారం చూశాక వాడిమీద అమితకోపం వచ్చింది.


రూమ్‌లోపలకు వచ్చి కూర్చుంటే పెద్దగా కేకలు, గొడ్డును బాదినట్లు శబ్దం. సన్నగా ఏడ్పు.

"ఏమీలేకపోతే అలాపూలచెండు విసురుతావా" అంటూ అరుస్తున్నాడు పెంకుటింట్లోంచి ఎవరో?

"నాకేమీ తెలియదండీ! అతనెవరో నేనెరుగను" ఎక్కిళ్ళమధ్య చెబుతోంది. స్నానంచేసి లోనికి వెళ్ళిన అమ్మాయి కాబోలు!

వినటానికి విసుగ్గావుండి లేచి బట్టలు వేసుకొని బయలుదేరి నెమ్మదిగా హోటల్‌లో రెండుమెతుకులు కతికాడు. సినిమా హాలుదగ్గర తక్కున ఆగిపోయాడు.

"ఆమె రాత్రులు" సినిమా అక్కడే ఆడుతున్నది? చాలాపెద్ద క్యూ వున్నది రిజర్వుడు టికెట్లదగ్గరకూడా! కాళ్ళు అప్రయత్నంగా క్యూలోకి తీసుకొని వెళ్ళాయి.




నెమ్మదిగా కదుల్తూంది క్యూ!

"బజారు రకం కాదుసార్! ఒకసారి చూస్తేమీకే తెలుస్తున్నది" అంటున్నాడెవడో.

ఆ కంఠధ్వని విని వులిక్కి పడ్డాడు, ఇందాక ఇంటివెనక పెంకుటింట్లోనుంచి వచ్చిన కంఠధ్వనే అది! సందేహంలేదు!

అతనికూడా వెళ్తున్న అతను చిద్విలాస్! తనను చూడలేదు.

సినిమాకోసం అయిదు తన దగ్గర అప్పు తీసుకొన్నాడు! మరి పెంకుటింటి అమ్మాయి కోసం ఎవరిదగ్గర అప్పు పట్టాడో?

అయినా ఆ అమ్మాయిభర్త అరగంట క్రితం అమెను గొడ్డును బాదినిట్లుబాదాడు సన్నజాజిమాల ఎవడో వేశాడంటూ- ఇప్పుడు పబ్లిగా బ్రోకర్‌లా వ్యవహరిస్తున్నాడు.

సినిమా చూస్తుంటే ఏమిటోగా వుంది. తెలుగు నిర్మాతలకన్నా మలయాళ నిర్మాతలు ఎలాగైనా డేరింగ్‌గా తీస్తున్నారు! హాలులో పరిస్థితి భయంకరంగా వుంది భాష అర్థంకాకపోయినా ప్రేక్షకుల యీలలు, చప్పట్లూ సీనుసీనుకూ అధికం అవసాగాయి. ఆడవాళ్ళ పక్కన కూర్చున్న కొద్దిమంది యువతులవైపుగా విపరీతమైన అవహేళనలూ అరుపులూ విసురుతున్నారు పురుషపుంగవులు.

పుండుమీద కారం చల్లినట్లూ వుంది కృష్ణ పని. సుందరిలేకుండా ఇంట్లోవుండటం కష్టమని ఇలా సినిమాకు వస్తే-పరిస్థితి మరీ ప్రమాదకరంగా పరిణమిస్తున్నది.

అయినా ఎంతలో ఎంత మార్పు! సుందరి పుట్టింటికి వెళ్ళి నిండా పన్నెండు గంటలుకాలేదు. ఎన్ని మార్పులు - ఎన్ని సంఘటనలూ - ఆమె వుండగా ఇలాంటి సంఘటనలేవీ తనకు ఎదురవలేదు. ఈ రోజే ఇలా ఒకదానివెంట ఒకటి ఎదురవుతున్నవి!

సినిమా పూర్తిగా చూడలేకపోయాడు కృష్ణ ఇంటికి తిరిగివెళ్ళి రోడ్డువైపు గదిలో కూర్చొని పింజపింజగా సిగరెట్ చైన్‌స్మోకింగ్ చేయసాగాడు. గంటలు గడుస్తున్నాయి గాని నిద్రరావడంలేదు. శివరాత్రి జాగారం చేసినట్లూ గడపి తెల్లవారబోతుండగా వెళ్ళి మంచంమీద పడుకున్నాడు.

నిద్రలేచేసరికి తొమ్మిది గంటలు దాటింది. ఆదరాబాదరా స్నానం చేసి ఆఫీసుకు పరుగెత్తాడు కృష్ణ.

ఆఫీసులో "సినిమా చాలా బాగుంది గురూ" అంటూ ఎదురొచ్చాడు చిద్విలాస్!

"బాగుండకేంజేస్తుంది? సినిమా తర్వాత మరీ బాగుండివుంటుంది" అని మనసులో అనుకొని పైకి మాత్రం "అలాగా" అని వూరుకున్నాడు కృష్ణ.

ఆఫీసు మూసివేసినాక హోటల్‌లో కాఫీతాగి యింటికి వెళ్ళాడు. చన్నీళ్ళ స్నానం తలారాచేసి దాబామీదకు వెళ్ళాడు.

వెనక పిట్టగోడ వారగా నిల్చొని పెంకుటింటిపెరట్లోకి చూసాడు.

కిలకిలా నవ్వుతోంది పెంకుటింట్లోని అమ్మాయి! మేడమీద గదిలోని యువకుడు ఏదో జోక్ వేసినట్లున్నాడు! తనని చూడగానే తుర్రున ఇంట్లోకి పరిగెత్తింది.

మేడమీద అతను తనను చూడలేదులా వుంది "సుజీ, సుజీ" అని పిలుస్తున్నాడు, ఆ అమ్మాయి పేరు సుజాత కాబోలు! నాలుగైదుసార్లు పిలిచి వూరుకున్నాడు మేడగదిలో యువకుడు.

నెమ్మదిగా నడిచి వెళ్ళి భోంచేసి వచ్చాడు కృష్ణ. నిద్రపట్టక కిందవుక్కగా వుంటే పరుపుతీసికొని దాబా మీదకు వెళ్ళాడు.

చల్లగాలికి నిద్రపట్టకపోగా మనసులోని వుక్క ఎక్కువకాసాగింది.

ఒకరాత్రప్పుడు "దబ్" మని శబ్దం. ఏమిటో అని వెనక్కు వెళ్ళి పిట్టగోడ పక్కగా నిలబడి చూడసాగాను.

మేడమీద యువకుడూ సుజాతా పెంకుటింటి పెరట్లో ఒకరినొకరు గాఢంగా కౌగలించుకొనివున్నారు. మేడమీదనుండి, ప్రహరీగోడమీదకు దిగి అక్కడనుండి దూకినట్లున్నాడతను.

ఆ యువకునిమీద జాలివేసిందికృష్ణకు! బజార్లో దొరికే సరుకును అంత అవస్థపడి దొంగతనంగా పొందాలా? పది రూపాయలు పారేసి వీధి వాకిలిని రాక ఇంత రిస్కు తీసుకొని పెరట్లోకెందుకు వచ్చాడో?

ఊరికే దొరికే వస్తువంటేమోజెక్కువ కాబోలు? లేక మగమనిషికి తెలియకుండా సుజాత ఇలా పై సంపాదనలు మొదలెట్టిందేమో?

లేదా ఎడ్వెంచర్‌లేందే రొమాన్సుకు రుచివుండదా? ఏమో?

ఆ రాత్రి నిద్రకరువయింది కృష్ణకు. అతనికి పెండ్లి కాకముందు ఇతర స్త్రీలతో పరిచయంగాని, పిచ్చితిరుగుళ్ళుగాని లేవు. చదువుకున్నంతకాలం బుద్ధిగా చదువుకున్నాడు, అద్దెకు అమ్మాయిలుంటారని వినడమేగాని ఎప్పుడూ చూడలేదటువంటి వారిని.

పెండ్లి అయిన దగ్గరనుండి సుందరి

## కొత్త ఊపిరి

వేటాడుతున్న పడగాడ్పు మధ్య
వెంటాడే తరతరాల దాహం
పైకిలెక్క మృత్యువు నీడలో
బతుకంతా యాచనగా
నిలదొక్కుకోడమే యజ్ఞంగా
మహానగరాల జనసందోహపు—
తీరాల్ని వొరసుకుంటూ
దోపిడి ద్వీపాల చుట్టూ సాగిపోడమే
ఇక్కడి జీవితమైతే ?


చిన్ననాటి కలలకు ప్రాణం పోసి
రైతువీరులు
చిందించిన రక్తం ఏరులై
ఎరుపెక్కి మరింత పదునెక్కి
పెత్తందారుల మదాన్ని చీల్చి
చిక్కనై గడ్డకట్టిన ఎరుపే
మరింత ఎరుపై నల్లని కొండలుగా
ఇప్పుడు ఆకారం దాల్చినా,
నల్లగొండ మండించే శ్రమశక్తిలో
ఎరుపు గిరిగా మారని రామగిరి ఖనిలో
కరుణించని ప్రకృతి వాడిలో
నార్లై తన్నుల జీవితమే నిరర్థమై
రెండు మెతుకుల కోసమే
రేయింబవళ్ళు
గొడ్డు చాకిరికే బలైపోడమే
అక్కడి బతుకైతే ?

పట్నానికి పల్లెకు మధ్య
నిరంతరం ఉనికిలో
రాజుకుంటున్న జనం నిప్పులు,
నిస్సత్తువలోకి మారకుండా
నిన్నూ-నన్నూ నిలబెడుతున్న
జీవన సంఘర్షణ !
రేపైనా ఈ నల్లని కొండల మంట
పట్నాల పొడుగాటి రోడ్లపై
భగభగమని
ఎరుపుల ఫ్యాక్టరీలో ఇక్కడి
చెమట కార్చే రైతు కొడుకు
అక్కడి నాగేటిచాలులో
పోరాటాన్ని చల్లుతున్న చేతులు
అందరి న్యాయ సౌధానికి
పునాదులనే నమ్మకమే
ముగింపులేని ఈ కవితాయానానికి
ఎప్పటికప్పుడు
మజిలీలు నిర్మించుకునే కొత్త ఊపిరి.

—నిఖిలేశ్వర్

రానూ నిముషం ఒకరి నొకరు వదలి వుండనూలేదు !

సుందరితో గడిపిన గడిచిన ఆరు నెలలో, మనసునిండా సుందరే వుండిపోవడంతో కృష్ణ ఇలాంటి అనుభవాల గురించి వినడంగాని చూడటంగాని జరుగలేదు. సుందరి పుట్టింటికి వెళ్ళనదగ్గర్నుండి రెండు రోజులలోనే జీవితంలో ఎప్పుడూ కనీ వినీ ఎరుగని విషయాలు చూస్తున్నాడు. వింటున్నాడు ! అంతా తమాషాగా వుంది !



"ఏంగురూ డల్‌గా వున్నావు? చెల్లెమ్మ యింకా తిరిగి రాలేదా?" అన్నాడు చిద్విలాసం ఆఫీసులో అడుగు పెడుతూంచే!

"రాలా!" అన్నాడు కృష్ణ.

"అయితే యీరోజురాత్రి మీ ఇంట్లో రమ్మీ ఆడదాం!" అన్నాడు చిద్విలాసం.

"సరే!" అన్నాడు ముక్తసరిగా. ఎవరో ఒకరువుంటే వొంటరితనంనుండి విముక్తి లభిస్తుం-! రెండు రాత్రులు వొంటరిగా వుండేసరికి కృష్ణ మనస్సు అద్దంమీద పాదరసంలా పరిగెడుతూ ప్రశాంతత లేకుండా పోయింది. సాధారణంగా ఒంటరిగా వుంటే కావలసినంత ప్రశాంతత ఉంటుందనుకోవటం కద్దు. కాని వొంటరితనం పెట్టే ఆలజడి అనుభవించివుండటంతో చిద్విలాసం రమ్మీ ఆడదామంటే వొప్పుకున్నాడు కృష్ణ !

సాయంత్రానికే బేచీ సిద్ధం అయారు. జీడిపప్పు పకోడీలూ, ఫ్లాస్కులతో టీ, పలావుపొట్లాలూ వచ్చాయి. పొద్దుపోయిందాకా ఆడి రెండు గంటలు కొట్టగానే లేచి ఎవరి యిళ్ళకు వాళ్లు వెళ్లారు. చిద్విలాసం మటుకు వుండిపోయాడు.

"నేను రూముకు ఎప్పుడు వెళ్ళినా ఒకటే! ఇప్పటిదాకా ఎక్కడకు వెళ్ళావు అని అడిగే వాళ్లులేరు గదా!" అన్నాడు చిద్విలాసం.

ముందు గదిలో చాపమీద పడుకుని నిద్రపోయాడు చిద్విలాసం. వెనక నున్న బెడ్‌రూమ్‌లో పడుకున్నాడు కృష్ణ. నిద్ర పట్టక మంచంమీద దొర్లిదొర్లి తెల్లవారి కాకుల అరుపులకు కునుకుపట్టింది.

"ఒరే కృష్ణా! లే! నేను వెళుతున్నా" అంటూ చిద్విలాసం కుదుపుతుంటే మెలకువ వచ్చింది.

బద్ధకంగా లేచి వెళ్ళాడు వీధి తలుపు వేయడానికి. తలుపు వేసి తిరిగి వస్తుంటే కింద నేలమీద వాడి నలిగిపోయిన సన్న

జాజి దండ కనపడ్డది. ఎప్పుడూ సుందరి సన్నజాజులు పెట్టుకోదే!అవంటే ఆమెకు అంత యిష్టం లేదు. ఎక్కడి నుంచి వచ్చినవబ్బా? ఆ సుజాత తలలో సన్న జాజులమాల చూచాడు నిన్న. అంతే!

నూట ఆరు డిగ్రీల ఉష్ణతాపంలాగుంది విరహం. 'ఇహ భరించలేనేమో' అని పిస్తుంది కృష్ణకు. పిచ్చెక్కినట్లుంది.తియ్యేదరి సుందరి దగ్గరకు వెళ్ళదామంటే ఆఫీసరు శెలవు మంజూరు చేయలేదు. ఆ రోజంతా పరధ్యానంగానే వున్నాడు. మధ్యాన్నం భోజనం చేయడం కూడా మర్చిపోయాడు.

సాయంత్రం స్నానం చేశాకగాని ఆకలి తెలియలేదు. హోటల్‌కి వెళ్ళి భోం చేసి వచ్చాడు.

బెడ్‌రూమ్‌లో పడుకుంటే నిద్ర పట్టదం లేదని వీధిగదిలో పడుకున్నాడు పరుపు వేసుకుని. ప్లేసుమార్చినా నిద్రాదేవికి దయకల్గలేదు. ఎన్ని గంటలయిందీ తెలియలేదు. తలుపుమీద ఎవరో తట్టినట్లుంటే వెళ్ళి తీశాడు. ఒక్క ఉదుటున తలుపు తోసుకుని లోపలికి వచ్చి పడింది సుజాత.చప్పున తలుపు మూసింది.గడియ వేసింది. మాట్లాడవద్దన్నట్లు నోటమీద చూపుడువేలుంచి సైగచేసింది రెండు నిముషాలలో ఎవరో బజారులో పరుగెడుతున్నట్లు శబ్దం వినపడ్డది. "ఎక్కడికి పోతారో చూస్తాగా" అని అనటంకూడా వినపడ్డది. పది నిముషాలున్నాక మరలా మనిషి తిరిగి వెళ్ళిపోయినట్లు చప్పుడు వినపడ్డాకగాని సుజాత కుదుట పడలేదు.

"నేనా నరకం భరించలేను. కాట్లకుక్కలా వళ్ళంతా కొరకాలని చూశాడు దుర్మార్గుడు! పక్కన నీళ్ళ చెంబుతో నెత్తిన మొట్టి ఇలా పరిగెత్తుకు వచ్చాను" రొప్పుతూ అంది సుజాత. ఆమె చీర, జాకెట్టు అక్కడక్కడా నలిగి వున్నాయి.

పంచేంద్రియాలు పనిచేయడం మానిన వాడిలా నిశ్చేష్టుడయి నుల్చున్నాడు కృష్ణ. బదులు చెప్పటానికి నోటమాట రావడం లేదు. తలుపు మీద ఎవరో బాదినట్లు శబ్దం.

ఒక్క ఉదుటున వచ్చి కృష్ణను కావిలించుకున్నది సుజాత. తలుపు బాదుతున్న శబ్దం ఎక్కువయింది. పెనవేసుకుపోయిన సుజాతను నెమ్మదిగా విడిపించుకుని "నువ్వు లోపలకు పద నేను తలుపుతీసి చూస్తాను" అన్నాడు నెమ్మదిగా.

"అమ్మో! ఇంకేమన్నా వుందా-నరికి పారేస్తాడు" అంది. తలుపుమీద బాదుతున్న శబ్దం ధ్వని పెరగసాగింది. ఏమనుకొన్నాదో ఏమో సుజాత ఒక్క ఉదుటున లోపలకు పరిగెత్తుకొని వెళ్ళి పడకగదిలో దూరి తలుపేసుకున్నది.

గుండెలరచేత్లో పెట్టుకొని తలుపు తీశాడు కృష్ణ. ఎదురుగా సుందరి. రిక్షా వాడిని పంపేసి "ఏమిటండీ ఆ మొద్దు నిదుర. తలుపెంత కొట్టినా లేవలేదూ" అంది.

"డిష్ అరవకు" అంటూ సుజాత వైనం చెప్పాడు సుజాత ఇంట్లో వున్నట్లు తెలిస్తే వాడొచ్చి పొడిచేస్తాడని చెప్పాడు.

"ఆ ఏమిటి? వెనక పెంకుటింటిలోది మనింటికొచ్చిందా? ఇప్పుడెక్కడుంది? అంది సుందరి.

"గదిలోకి వెళ్ళి తలుపేసుకుంది." అన్నాడు కృష్ణ.

"ఆసి భడవా" అంటూ పోయి పడక గది తలుపు పట్టుకుని బాదసాగింది సుందరి.

అయిదు నిముషాలయినాక తలుపు తెరిచి బిక్కు బిక్కుమంటూ బయటకు వచ్చింది సుజాత.

ఒక్క ఉదుటున పాము మీద దూకే ముంగిసలా సుజాత మీదకు దూకి జుట్టు పట్టుకొని బయటకు యీడ్చి వీపుమీద బాదసాగింది సుందరి. "నా కొంపకే ఎసరు పెడతావా దొంగభడవా" అంటూ సుజాత జుట్టుముడిలోదాచుకొన్న బంగారు గొలుసు కాస్తా కిందపడింది.

ఎప్పుడైతే గొలుసు కిందపడిందో అప్పుడు సుందరి పట్టు విడిపించుకుని "అయ్యో రమ్మంటేను" అని నసిగింది సుజాత.

"ఆయనెటువంటివారో నేనెరుగనా? నీ టక్కులు నా దగ్గర పారవు" అంటూ కిందపడ్డ బంగారు గొలుసు తీసింది సుందరి. అదే అదను చూసుకొని వీధి తలుపు తీసుకుని వుడాయించింది సుజాత.

"ఆ! నా గొలుసు కాజేయటానికి ఎంత ప్లాన్ వేసింది" అంటూ పడకగదిలో అలమరలోని నగల పెట్టె వద్దకు వెళ్ళింది సుందరి. "అమ్మయ్య! ఏమీ పోలేదు. అమ్మకు బాగా వుందిగదా అని మెయిల్లో వచ్చాను వంటరిగా అవస్థపడుతుంటారని. సమయానికి వచ్చాను. లేకపోతే యిల్లు దోచుకునేది" అంది సుందరి. "మొగుడు తన్నినట్లు అందరితో చెప్పుకునేది సాను భూతికోసం. దీని గుణం మంచిది కాదని నాకు ముందే తెలుసు. సంసారుల యిళ్ళ మధ్య ఇలాంటిదుంటే వాసానికి చదపట్టినట్లు ప్రమాదం. చివరకు మనకిద్దరకూ తగాదా పెట్టాలని చూసింది చూశారా!" అన్నది.

వంటరితనం బాధ వదలినందుకు సంతోషంగా వుంది కృష్ణకు. కాకపోతే సుజాత సంగతి ముందే తెలుసుకొన్న సుందరి ఆ సంగతి అంతవరకూ తన కెందుకు చెప్పలేదో అర్థంకాలేదతనికి బుర్ర బద్దలుకొట్టుకున్నా. ●

